



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
జనవరి 4, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## ప్రపంచ మార్కెట్ కైవసం చేసుకునే స్థాయికి తెలుగు సినీ పరిశ్రమ చేరడం గర్వకారణం: చంద్రబాబు



హైదరాబాదులో ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు

హాజరైన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు

గిడుగు రామ్మూర్తి, రామోజీరావు వంటి పెద్దలను స్మరించుకోవాలని వెల్లడి

వివిధ రంగాల్లో తెలుగువారు బ్రహ్మాండంగా రాణిస్తున్నారని హర్షం

హైదరాబాదులో ఏర్పాటు చేసిన ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన తన ప్రసంగంలో తెలుగు భాష ఔన్నత్యాన్ని, వివిధ రంగాల్లో తెలుగు వ్యక్తుల ఘనతలను కొనియాడారు. తెలుగు భాషాభివృద్ధి కోసం శ్రద్ధ పెట్టిన గిడుగు రామ్మూర్తి పంతులు గారిని, రామోజీరావు వంటి పెద్దలను ఒక్కసారి స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వీరంతా తెలుగు భాష కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. "రాజకీయాల్లో

(మిగతా 2వ పేజీలో)



## కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు

ఫార్ములా ఈ-రేసింగ్ కేసును దర్యాప్తు చేస్తున్న ఏసీబీ

ఈ నెల 6న ఉదయం 10 గంటలకు విచారణకు హాజరు కావాలని ఆదేశం

దాన కిశోర్ నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా దర్యాప్తు చేస్తోన్న ఏసీబీ

## రాబడి సరిపోవడం లేదు: సీఎం రేవంత్




ప్రతి నెలా రూ.18,500 కోట్ల ఆదాయం వస్తోంది..
కనీస అవసరాలకే రూ.22,500 కోట్లు కావాలన్న సీఎం

సమస్యల పరిష్కారానికి ధర్నాలే అవసరం లేదు...
చర్చల ద్వారా పరిష్కారమవుతాయన్న సీఎం

సర్వశిక్షా అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసే అవకాశం లేదని స్పష్టీకరణ

ప్రభుత్వానికి ఆదాయం లేకుండా పోయిందని, ప్రతి నెల వస్తోన్న రాబడి సరిపోవడం లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితిలో మార్పులు తీసుకురావడానికి కాస్త సమయం పడుతుందన్నారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీ, క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉద్యోగులకు ఒకటో తేదీనే వేతనాలు చెల్లిస్తున్నామన్నారు. ఆర్థిక పరిస్థితుల వల్ల కొన్ని సమస్యలను పరిష్కరించలేకపోతున్నామని తెలిపారు. ప్రభుత్వానికి ఆదాయం లేకుండా పోయిందని, దీంతో పలు సమస్యలు అపరిష్కృతంగా ఉంటున్నట్లు చెప్పారు. ప్రతి నెలా ప్రభుత్వానికి రూ.18,500 కోట్ల ఆదాయం వస్తోందని, అది సరిపోవడం లేదన్నారు. కనీస అవసరాలకే ప్రతి నెల రూ.22,500 కోట్లు కావాలన్నారు. ఆర్థిక పరిస్థితుల్లో మార్పులు తీసుకురావడానికి ఇంకాస్త సమయం పడుతుందన్నారు. ఉద్యోగుల సమస్యలను అర్థం చేసుకొని పరిష్కరిస్తామన్నారు. సమస్యల పరిష్కారానికి ధర్నాలే చేయాల్సిన అవసరం లేదన్నారు. చర్చల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయని తెలిపారు. రాజకీయాల కోసం కొందరు నిరసనలను, ధర్నాలను ప్రేరేపిస్తున్నారని ఆరోపించారు. రాజకీయ నేతల ఉచ్చులో పడితే చివరకు నష్టపోయేది ఉద్యోగులే అన్నారు. ఒప్పంద ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ఉన్నప్పటికీ చేయలేని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. సర్వశిక్షా అభియాన్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసే అవకాశం లేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా రెగ్యులరైజ్ చేస్తే కోర్టుల్లో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అవకాశం లేకపోయినప్పటికీ రెగ్యులరైజ్ కోసం పట్టుబడితే సమస్య

(మిగతా 2వ పేజీలో)



## చైనా కొత్త వైరస్‌పై స్పందించిన కేంద్ర ప్రభుత్వం

ప్రస్తుత పరిస్థితి గురించి ఆందోళన అవసరం లేదన్న డీజీహెచ్ఎస్

డేటా ప్రకారం ఎలాంటి మార్పులు లేవన్న డీజీహెచ్ఎస్ ఉన్నతాధికారి

శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ల నియంత్రణకు సాధారణ జాగ్రత్తలు తీసుకోవాలని సూచన



## అబద్ధమని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా: కవిత



## రైతుల జీవితాలతో చెలగాటం ఆడితే సహించం

:: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

### నా కోసం నేనో ఇల్లు కట్టుకోలేదనే విషయం

## దేశానికి తెలుసు: ప్రధాని మోదీ

గత పదేళ్లలో పేదల కోసం 4 కోట్ల ఇళ్లు కట్టామన్న మోదీ

మేం అద్దాల మేడలో ఉండటం లేదన్న ప్రధాని

పదేళ్లుగా ఢిల్లీని ఓ విపత్తు చుట్టుకుందన్న ప్రధాని

బీజేపీలోనే అసలైన విపత్తు ఉందన్న కేజ్రీవాల్



న్యూఢిల్లీ: మోదీ తన కోసం ఏమీ నిర్మించుకోలేదన్న విషయం ఈ దేశ ప్రజలకు తెలుసు అని, కానీ పేద ప్రజల కోసం మాత్రం నాలుగు కోట్ల ఇళ్లు నిర్మించినట్లు ప్రధాని తెలిపారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. నేను కూడా అద్దాల మేడ కట్టుకునేవాడిని అంటూ ఆమ్ ఆద్మీ పార్టీని ఆయన విమర్శించారు. ఇటీవల నిర్మించిన ఢిల్లీ సీఎం నివాసం కోసం భారీ మొత్తంలో ఖరీదైన వస్తువులను వాడారు. దానిపై ఆరోపణలు వస్తున్నాయి. పబ్లిక్ వర్క్స్ శాఖ రిలీజ్ చేసిన ఇన్వెంటరీలో విస్తుపోయే లెక్కలు ఉన్నాయి. సీఎం బంగ్లా కోసం చాలా హైఎండ్ ఎలక్ట్రానిక్ వస్తువుల్ని వాడినట్లు ఉన్నది. దీంతో బీజేపీ, ఆమ్ ఆద్మీ మధ్య రాజకీయ వేడి చెలరేగింది. గత పదేళ్ల నుంచి ఢిల్లీని ఆపద చుట్టేసిందని, అన్నాహజారేను

(మిగతా 2వ పేజీలో)

### రేపటి నుంచి ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం...

## ప్రారంభించనున్న నారా లోకేశ్

ఇంటర్మీడియట్‌ను బలోపేతం చేసేందుకు మంత్రి నారా లోకేశ్ చర్యలు

డొక్కా సీతమ్మ పథకం పేరిట ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం

రేపు విజయవాడలో లాంఛనంగా ప్రారంభించనున్న మంత్రి లోకేశ్

రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేసేందుకు విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ నిర్మాణాత్మక చర్యలకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల హాజరుశాతం, ఫలితాల మెరుగుదలకు పలు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న 1,48,419 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' అమలు చేయాలని నిర్ణయించారు. రేపు (జనవరి 4) విజయవాడ పాయకాపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని మంత్రి లోకేశ్ లాంఛనంగా ప్రారంభిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొననున్నారు. 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు 398 పాఠశాలలు అనుసంధానమై ఉండగా, అక్కడ భోజనాలను తయారు చేస్తారు. మిగిలిన 77 కళాశాలలను కేంద్రీకృత వంటశాలలకు అనుసంధానించారు. ఇంటర్మీడియట్ విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకం అమలుకు ఈ ఏడాది రూ.27.39 కోట్లు, వచ్చే విద్యాసంవత్సరంలో రూ.85.84 కోట్లు ఖర్చుచేయనున్నారు.



## ప్రపంచ మార్కెట్ కైవసం చేసుకునే స్థాయికి

# తెలుగు సినీ పరిశ్రమ చేరడం గర్వకారణం: చంద్రబాబు

నీలం సంజీవరెడ్డి, పీవీ నరసింహారావు, జీఎంసీ బాల యోగి, వెంకయ్యానాయుడు... సుప్రీంకోర్టు సీజేఐగా జస్టిస్ కోకా సుబ్బారావు, జస్టిస్ ఎన్వీ రమణ వంటి తెలుగు వారు తమ పదవుల్లో రాణించారు. ఇవాళ తెలుగు వారు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారు. క్రీడల్లో కరణం మల్లీశ్వరితో ప్రారంభమైన ప్రస్థానం... పుల్లెల గోపీచంద్, ద్రోణవల్లి హారిక, వీవీఎస్ లక్ష్మణ్, వెంకటపతిరాజు, పీవీ సింధు, పెంటేల హరికృష్ణ, కోనేరు హంపి, మొన్ననే సెంచరీ కొట్టిన నితీశ్ కుమార్ రెడ్డి వరకు ఎంతోమంది తెలుగువారు క్రీడల్లో బ్రహ్మాండంగా రాణిస్తున్నారు. మరోవైపు... మొన్నటివరకు చెన్నైలో ఉన్న తెలుగు చిత్ర పరిశ్రమను హైదరాబాదుకు తీసుకురావాలని మేమంతా ప్రయత్నాలు చేశాం. ఇవాళ తెలుగు ఫిలిం ఇండస్ట్రీని చూస్తే భారతదేశంలోనే నెంబర్ వన్ చిత్ర పరిశ్రమగా తయారైంది. ప్రపంచ మార్కెట్ ను కైవసం చేసుకునే స్థాయికి తెలుగు చిత్ర పరిశ్రమ చేరుకోవడం మనందరికీ గర్వకారణం. కూచిపూడి నృత్యం గురించి చెప్పుకోవాల్సి వస్తే... ఆ కళా రూపం మన సొంతం. ఎన్నో ఏళ్లుగా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో భాగంగా ఉన్న బతుకమ్మ కూడా ఇలాంటిదే. పొట్టి శ్రీరాములు సంకల్పం మనలో ఉంది... టంగుటూరి ప్రకాశం పంతులు గుండె ధైర్యం మనలో ఉంది... అల్లూరి సీతారామరాజు పౌరుషం మనలో ఉంది... ఎన్టీఆర్ ఆత్మాభిమానం మనలో ఉంది... పీవీ నరసింహారావు చాణక్యనీతి, తెలివితేటలు మనలో ఉన్నాయి... ఇవన్నీ ఉండగా నా ఆకాంక్ష ఒక్కటే. 2047 నాటికి ప్రపంచంలో నెంబర్ వన్ కమ్యూనిటీ ఏదంటే... దానికి చిరునామాగా తెలుగు జాతి ఉండాలనేదే నా ఆకాంక్ష. అది జరగాలంటే ఒక సంకల్పం ఉండాలి. అందుకోసం కృషి చేయాలి.

ఒకప్పుడు హార్డ్ వర్క్ చేసేవారు... కానీ ఇప్పుడు స్మార్ట్ వర్క్ చేయాలి. ఒకప్పుడు కష్టపడి పనిచేయాలని చెప్పేవారు. కానీ ఇప్పుడు టెక్నాలజీ వచ్చింది... స్మార్ట్ గా పనిచేస్తే ఏదైనా సాధ్యమే అని చెబుతున్నా. టెక్నాలజీ వల్ల నష్టాలు ఉన్నాయి, దీని వల్ల మానవ సంబంధాలు కూడా దెబ్బతింటున్నాయని చాలామంది అంటున్నారు. అయితే టెక్నాలజీని సరైన రీతిలో ఉపయోగిస్తే ప్రపంచాన్ని కూడా శాసించే శక్తి వస్తుంది. అదే టెక్నాలజీకి బానిసగా మారి, దుర్వినియోగం చేస్తే పిచ్చి పట్టే పరిస్థితి వస్తుంది! ఇటువంటి పరిస్థితుల్లో ప్రపంచ తెలుగు




సమాఖ్య మహాసభలను ఏర్పాటు చేయడాన్ని అదృష్టంగా భావిస్తున్నాను. భగవంతుడు నాకు ఎంత శక్తి ఇస్తాడో అంత శక్తినీ ఉపయోగించి... తెలుగుజాతిని నెంబర్ వన్ చేసేందుకు ఏమేం చేయాలో అవన్నీ చేస్తాను. తెలుగు జాతి అంతా ఒక్కటే... మనకు విభేదాల్లేవు. అన్ని విషయాల్లో తెలుగు వారు సమష్టిగా దూసుకుపోవాలని ఆకాంక్షిస్తున్నాను. ఇలాంటి మహాసభల వల్ల మనలో ఉన్న సంకల్పం పట్ల పునరంకితం అయ్యేందుకు అవకాశం ఏర్పడుతుంది" అని చంద్రబాబు వివరించారు.

# చైనా కొత్త వైరస్‌పై స్పందించిన కేంద్ర ప్రభుత్వం

**ప్రస్తుత పరిస్థితి గురించి ఆందోళన అవసరం లేదన్న డీజీహెచ్ఎస్**

**డేటా ప్రకారం ఎలాంటి మార్పులు లేవన్న డీజీహెచ్ఎస్ ఉన్నతాధికారి**

**శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ల నియంత్రణకు సాధారణ జాగ్రత్తలు తీసుకోవాలని సూచన**



చైనాలో వెలుగు చూసిన కొత్త వైరస్‌పై భారత కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య సేవల సంస్థ (డీజీహెచ్ఎస్) స్పందించింది. చైనాలో కొత్త వైరస్ కారణంగా అక్కడ ప్రజలు పెద్ద ఎత్తున ఆసుపత్రులకు వరుస కడుతున్నట్లు మీడియా కథనాలు వస్తున్నాయి. ఇది ప్రపంచాన్ని మరోసారి ఆందోళనకు గురి చేస్తోంది. చైనా కొత్త వైరస్‌పై డీజీహెచ్ఎస్ స్పందించింది. ప్రస్తుత పరిస్థితి గురించి ఆందోళన అవసరం లేదని తెలిపింది. చైనాలో వెలుగు చూసిన హ్యూమన్ మెటానిమో వైరస్ వ్యాప్తి పట్ల ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని తెలిపింది. ఈ మేరకు డీజీహెచ్ఎస్ ఉన్నతాధికారి డాక్టర్ అతుల్ గోయల్ తెలిపారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల గురించి ఎవరూ భయపడాల్సిన పని లేదన్నారు. శ్వాసకోశ సంబంధిత ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడుకోవడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చైనాలో హెచ్ఎంపీవీ వైరస్ ఆందోళన కలిగిస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయని, ఈ వైరస్ సాధారణ జలుబుకు కారణమయ్యే ఇతర శ్వాసకోశ వైరస్‌ల మాదిరిగానే ఉంటుందని డాక్టర్ అతుల్ తెలిపారు. వృద్ధులు, పిల్లల్లో ఇది ఫ్లూ వంటి లక్షణాలను చూపిస్తుందని తెలిపారు. మన దేశంలోనూ శ్వాసకోశ సంబంధిత వైరస్ వ్యాప్తికి సంబందించిన డేటాను విశ్లేషించామన్నారు. డిసెంబర్ వరకు ఉన్న డేటా ప్రకారం ఎలాంటి గణనీయమైన మార్పులు కనిపించలేదన్నారు. సాధారణంగా శీతాకాలంలో శ్వాసకోశ వైరస్ ఇన్‌ఫెక్షన్లు ఎక్కువగా వ్యాప్తి చెందుతాయన్నారు. ఇందుకోసం ఆసుపత్రులు ఇతర సామగ్రి, బెడ్స్‌ను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ప్రజలు అన్ని శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ల నియంత్రణకు సాధారణ జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. దగ్గు, జలుబు ఉన్న వ్యక్తులు అందరిలో కలవకపోవడమే మంచిదన్నారు. అలా చేస్తే ఇన్‌ఫెక్షన్ వ్యాప్తి ఉండదన్నారు. మామూలుగా దగ్గు, తుమ్ము వస్తే కర్చీఫ్ అడ్డు పెట్టుకోవాలని సూచించారు. జలుబు, జ్వరం వంటివి ఉంటే మెడిసిన్ తీసుకోవాలన్నారు.

# 13 నుంచి సీఎం రేవంత్ విదేశీ పర్యటన

15 వరకు ఆస్ట్రేలియాలో.. క్రీడలకు ప్రోత్సాహం,
శిక్షణపై అధ్యయనం చేయనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

19 నుంచి 21 వరకు
సింగపూర్‌లో పర్యాటక అభివృద్ధిపై పరిశీలన

21 నుంచి 23 వరకు దావోస్‌లో..
వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో పాల్గొననున్న రేవంత్



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నెల 13 నుంచి విదేశాల్లో పర్యటించనున్నారు. 13న ఆస్ట్రేలియా వెళ్లనున్న ఆయన.. అక్కడ క్వీన్స్‌ల్యాండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీని సందర్శిస్తారు. అక్కడ క్రీడాకారులకు అందిస్తున్న శిక్షణ, మౌలిక సదుపాయాలను పరిశీలిస్తారు. రాష్ట్రంలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీని ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో ఈ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. 15న సీఎం రాష్ట్రానికి తిరిగి రానున్నారు. మళ్లీ ఈ నెల 19 నుంచి 21 వరకు సింగపూర్‌లో పర్యటించనున్నారు. తెలంగాణలో పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం కొత్త పర్యాటక పాలసీని ప్రకటించిన నేపథ్యంలో... సింగపూర్‌లో పర్యాటకాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను పరిశీలిస్తారు. ప్రపంచ పర్యాటకులను ఆకట్టుకోవడానికి సింగపూర్ ఎలాంటి సౌకర్యాలను కల్పిస్తోందన్న అంశాన్ని అధ్యయనం చేస్తారు. అనంతరం ఈ నెల 21 నుంచి 23 వరకు స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో పర్యటించి వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో పాల్గొంటారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు పెట్టుబడులను ఆకర్షించడంతోపాటు ప్రముఖ కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంటారు. దావోస్ పర్యటనకు సీఎంతో పాటు పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ తదితరులు వెళ్లనున్నారు.



# రైతు భరోసా కోసం రైతులు అడుక్కోవాలా?: కేటీఆర్

హైదరాబాద్: రైతు భరోసాకు మళ్లీ దరఖాస్తులు ఇవ్వాలని అంటున్నారు.. రైతు భరోసా కోసం రైతులు అడుక్కోవాలా? అంటూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఇప్పటివరకు ఒక రూపాయి కూడా రైతు భరోసా కింద రైతులకు ఇవ్వలేదు.. రైతు యాచించాలని ఈ ప్రభుత్వం కోరుకుంటోందంటూ ధ్వజమెత్తారు. మొన్నటి వరకు కుల గణన డ్రామా చేశారని దుయ్యబట్టారు. "ఊరూరా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాణ పత్రం ఇవ్వాలి. ఏ ఊళ్లో ఎంత రుణమాఫీ చేశారో లిస్ట్ బయటపెట్టాలి. ఏ ఊళ్లో ఎంతమందికి బోనస్ ఇచ్చారో డిక్లరేషన్ ఇవ్వాలి. ఏ ఊళ్లో రైతు కూలీలకు ఎంత బాకీ పడ్డావో ఆ లిస్ట్ కూడా బయటపెట్టాలి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు. కుక్కను చంపే ముందు పిచ్చిదని ముద్ర వేయాలని.. రైతు బంధు పథకాన్ని కూడా బొందపెట్టే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తోందంటూ కేటీఆర్ నిప్పులు చెరిగారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలనే కుట్ర చేస్తున్నారు. రూ.22 వేల కోట్లు ఎక్కడ దారి మళ్లాయో లిస్ట్ బయటపెట్టాలి. ఈ ప్రభుత్వం పచ్చి దొంగ మాటలు మాట్లాడుతోంది. ఈ ప్రభుత్వాన్ని రైతులు నిలదీయాలి. ప్రమాణ పత్రం ఎందుకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని అడగండి. ..ఒక్కొక్క రైతుకు, ఒక్కొక్క ఎకరానికి ప్రభుత్వం బాకీ పడ్డ మొత్తం 17,500, ఊరూరా పోస్టర్లు వేసి మరీ రైతులకు తెలిసేలా చేస్తాం. రైతు బంధును లేకుండా చేయాలనే చిల్లర ప్రయత్నం రేవంత్ చేస్తున్నారు. రైతులను దొంగలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. రైతులు అడుక్కుంటారా అని వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతున్నారు. ఈ ప్రభుత్వ ధోరణి ఆలోచన చాలా దారుణంగా ఉంది" అని కేటీఆర్ నిలదీశారు.

రైతులను చైతన్య పరుస్తాం. ఈ ప్రభుత్వం మెడలు వంచుతాం. వరుసగా 11 సార్లు రైతులకు సమయానికి రైతు భరోసా కేసీఆర్ ప్రభుత్వం వేసింది. రూ.73 వేల కోట్లు రైతు భరోసా కింద రైతులకు నేరుగా వేశాము. ఈ ప్రభుత్వంలో ఒక్క రూపాయి కూడా రైతు భరోసా కింద వేయలేదు. కాంగ్రెస్ వరంగల్‌లో రైతు డిక్లరేషన్ పేరుతొ బిల్డప్ ఇచ్చింది. వరంగల్ రైతు డిక్లరేషన్ ఏమైంది? వరంగల్ రైతు డిక్లరేషన్‌ను అమలు చేయాలని బీఆర్ఎస్ డిమాండ్. ప్రజా పాలన కింద కోటి ఆరు లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఆ డిటైల్స్ అన్ని ప్రభుత్వం దగ్గర వున్నా.. మళ్లీ ప్రమాణ పత్రాలు ఎందుకు?? రైతులు ఏ పంట వేసారో అని ప్రమాణ పత్రం ఇవ్వాలని ఈ ప్రభుత్వం కొత్త డ్రామాకు తెరతీసింది.. ప్రమాణ పత్రాలు ఎవ్వరూ ఇవ్వాలి .. ఈ ప్రభుత్వం ప్రమాణ పత్రాలు ఇవ్వాలి. కౌలు రైతులకు , భూ రైతులకు రైతు భరోసా ఎలా ఇస్తారో ప్రభుత్వం చెప్పాలి. 22 వేల కోట్లు దుర్వినియోగం అని దొంగ మాటలు ఈ ప్రభుత్వం మాట్లాడుతుంది. 22 వేల కోట్ల నిధులు ఎక్కడికి వెళ్ళాయో ఈ ప్రభత్వం చెప్పాలి.. చెప్పే దమ్ము ఈ ప్రభుత్వానికి ఉందా ??" అంటూ కేటీఆర్ ప్రశ్నించారు.

# కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు

మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు జారీ చేసింది. ఫార్ములా ఈ-రేసింగ్ కేసును ఏసీబీ దర్యాప్తు చేస్తోంది. ఈ క్రమంలో ఈ నెల 6న ఉదయం పది గంటలకు విచారణకు హాజరు కావాలని ఏసీబీ నోటీసుల్లో పేర్కొంది. అంటే వచ్చే సోమవారం కేటీఆర్ విచారణకు హాజరు కావాల్సి ఉంటుంది. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ మున్సిపల్ శాఖ, ఫార్ములా ఈ-ఆపరేషన్స్ లిమిటెడ్ మధ్య జరిగిన ఒప్పందం, అందులో చోటు చేసుకున్న ఉల్లంఘనలపై అధ్యయనం చేస్తోంది. ఈ క్రమంలోనే కేసు ఫిర్యాదుదారు పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్ నుంచి పలు విడతలుగా సమాచారం సేకరించింది. ఇటీవల దాన కిశోర్ ను ఏడు గంటల పాటు విచారించిన ఏసీబీ పలు వివరాలను తీసుకుంది. దాన కిశోర్ ఇచ్చిన సమాచారం ఆధారంగా దర్యాప్తును ముందుకు తీసుకువెళుతోంది. ఈ క్రమంలోనే కేటీఆర్‌కు నోటీసులు జారీ చేసింది. ప్రాథమిక దర్యాప్తు క్రమంలో ఎంఏయూడీ నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా, ఒప్పందంలో చోటు చేసుకున్న పలు కీలక ఉల్లంఘనలు ఉన్నట్టు ఏసీబీ భావిస్తోంది. వీటి ఆధారంగా నిందితులను విచారించే అవకాశం కనిపిస్తోంది.

# రాబడి సరిపోవడం లేదు: సీఎం రేవంత్

పెరుగుతుంది తప్ప పరిష్కారం కాదని గుర్తించాలన్నారు.

**ఆర్ఆర్ఆర్ కోసం భూసేకరణ వేగవంతం చేయాలి: రేవంత్**

రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) కోసం భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఈరోజు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సచివాలయంలో ఆర్ఆర్ఆర్, ఆర్ అండ్ బీ, నేషనల్ హైవే ప్రాజెక్టులపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా రీజినల్ రింగ్ రోడ్డుపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. నాగపూర్-విజయవాడ కారిడార్‌కు సంబంధించి రాష్ట్రంలో అసంపూర్తిగా మిగిలిన భూసేకరణ ప్రక్రియను సంక్రాంతి లోగా పూర్తి చేయాలన్నారు. అటవీ శాఖ పరిధిలో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. అటవీ శాఖ, ఆర్ అండ్ బీ శాఖలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. సమన్వయం కోసం ఈ రెండు శాఖల నుంచి ఒక్కో అధికారిని ప్రత్యేకంగా నియమించాలన్నారు. ఈ రెండు శాఖలు సమావేశమై సంబంధిత శాఖల పరిధిలోని భూసేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలన్నారు. తెలంగాణలోని ప్రతి మండల కేంద్రం నుంచి ఆ మండలంలోని గ్రామాలకు బీటీ రోడ్డు ఉండాలన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని రోడ్డు వెడల్పు కార్యక్రమాలు డిజైన్ చేయాలన్నారు. ఈ రోడ్ల నిర్మాణాల కోసం విడతల వారీగా నిధులు విడుదల చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోడ్డు లేని గ్రామం ఉండవద్దన్నారు.

# అబద్ధమని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా: కవిత

హైదరాబాద్: జనగణనలో భాగంగా కుల గణన చేయాలని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఇందిరాపార్క్ దగ్గర బీసీ మహా సభలో మాట్లాడుతూ.. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందేనన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో బీసీలకు న్యాయం జరగలేదు. మండల్ కమిషన్ రిపోర్ట్‌ను బీరువాలో పెట్టారు. మండల్ కమిషన్‌ను ఎందుకు పక్కన పెట్టారో చెప్పాలి?. కాంగ్రెస్ పాలనలో ఎప్పుడూ బీసీలకు అన్యాయమే జరిగింది. అబద్ధమని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా" అని కవిత సవాల్ విసిరారు. "దొంగ లెక్కలు, కాకి లెక్కలు కాకుండా వాస్తవ లెక్కలు తీయాలి. కులం ఆధారంగా రాజ్యాంగ నిర్మాతలు కొన్ని రక్షణలు కల్పించారు. బీసీల కోసం పని చేసిన వీపీ సింగ్ ప్రభుత్వాన్ని బీజేపీ కూలగొట్టింది. నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ హయాంలో బీసీలకు అన్యాయం జరిగింది. బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే దేశం విచ్ఛిన్నం అవుతుందని రాజీవ్ గాంధీ అన్నారు. 2011 కులగణన చేసిన నివేదికను అప్పటి యూపీఏ ప్రభుత్వం బహిర్గతం చేయలేదు. ఆ తర్వాత వచ్చిన బీజేపీ ప్రభుత్వం కూడా నివేదిక బయటపెట్టలేదు" అని కవిత చెప్పారు. "కులగణన చేయబోమని బీజేపీ స్పష్టం చేసింది. రెండు జాతీయ పార్టీలు బీసీలకు తీరని అన్యాయం చేశాయి. కేవలం ప్రాంతీయ పార్టీలు మాత్రమే బీసీలకు న్యాయం చేశాయి. కేసీఆర్, ఎన్టీఆర్ వంటి ప్రాంతీయ పార్టీల నాయకులు మాత్రమే బీసీలకు న్యాయం చేశారు" అని కవిత అన్నారు.

# రైతుల జీవితాలతో చెలగాటం ఆడితే సహించం

## ::: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్: 'రైతుల జీవితాలతో చెలగాటం ఆడితే సహించబోమని' కాంగ్రెస్ ప్రభుత్వానికి కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి హెచ్చరించారు. నాంపల్లిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. 'రుణ మాఫీ వచ్చే నాలుగేళ్లలో కూడా పూర్తిస్థాయిలో అమలు చేసే పరిస్థితి లేదు. 35 రోజుల క్రితం రుణమాఫీ చెక్కు ఇచ్చినా..ఇప్పటి వరకు రైతుల అకౌంట్లలో డబ్బులు జమకాలేదు. రైతుల దగ్గర ధాన్యం కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు వైఫల్యం చెందింది. పండిన ప్రతి గింజకు కేంద్ర ప్రభుత్వమే డబ్బులు ఇస్తుంటే.. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తుంది. ధాన్యం కొనుగోలు కోసం కేంద్ర ప్రభుత్వం 26 వేల కోట్లు ఖర్చుపెడుతోంది. రాష్ట్ర ప్రభుత్వానికి అధికార యంత్రాంగంపై పట్టు లేదా ? రైతులంటే పట్టింపు లేదా ? ఎందుకు ధాన్యం కొనుగోలు చేయలేకపోతుంది ?. రైతులతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం ఆడుతోంది. పత్తి, వరి పంటలను కొనుగోలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఎరువుల ధరలు విపరీతంగా పెరిగినప్పటికీ భారం అంతా కేంద్ర ప్రభుత్వం భరిస్తోంది. రైతులపై భారం పడకుండా రైతు పక్షపాతిగా మోదీ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుంది' అని అన్నారు.

# నా కోసం నేనో ఇల్లు కట్టుకోలేదనే విషయం దేశానికి తెలుసు: ప్రధాని మోదీ



ముందు పెట్టి, కొందరు నిజాయితీలేని వాళ్లు ఢిల్లీని ఆపదలోకి నెట్టేశారని, ఆప్ పార్టీ.. ఢిల్లీపై ఆపదలా పడి, మొత్తం దోచేసుకుంటోందని ప్రధాని విమర్శించారు. రాజకీయ, ఆర్థిక స్థిరత్వానికి ఇండియా సింబల్‌గా మారిందన్నారు. 2025లో భారత పాత్ర మరింత బలపడిందన్నారు. ఈ ఏడాది ప్రపంచ పట్టికలో ఇండియాను మరింత ఉన్నత స్థానంలో నిలపాలన్నారు. ఇండియాను అతిపెద్ద ఉత్పత్తి దేశంగా మార్చాలన్నారు. ఢిల్లీ అభివృద్ధికి ఇది చాలా ముఖ్యమైన రోజు అని ప్రధాని మోదీ తన ట్వీట్‌లో వెల్లడించారు. జుగ్గి-జోప్రి అర్బన్ రీడెవలప్‌మెంట్ ప్రాజెక్టుకు చెందిన 1675 ఫ్లాట్లను ప్రధాని మోదీ ఆవిష్కరించారు. అశోక్ విహార్ ఏరియాలోని స్వాభిమాన్ అపార్ట్‌మెంట్‌లో నిర్మించిన ఈబ్ల్యూఎస్ ఫ్లాట్లకు చెందిన లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందజేశారు.

# కొండకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అజరామరం పద్యనాటిక ప్రదర్శన

**పలు పాత్రలలో నటించిన పాఠశాల ఉపాధ్యాయులు**

**కొండకల్ పాఠశాల వేదికగా పొన్నగంటి తెలగన కవి అజరామరం ప్రదర్శించడం మా పాఠశాలకి గర్వకారణం.. ప్రధానోపాధ్యాయులు జీవన జ్యోతి**

**విద్యార్థులలో చారిత్రాత్మక అవగాహన పెంచడంలో సహాయపడుతుంది**



శంకరపల్లి , జనవరి: 03:(వార్త మిర్రర్) : జిల్లా ఉన్నత పాఠశాల కొండకల్ లో సుప్రసిద్ధ కవి దోరవేటి రచించిన "అజరామరం" అనే చారిత్రాత్మక పద్యనాటిక ప్రదర్శించారు . ఈ నాటిక, ప్రముఖ తెలుగు కవి, విశ్రాంత తెలుగు బాషోపాధ్యాయులు, వాగ్గేయాకారుడు పొన్నకంటి "తెలగన" కవి జీవిత కథ ఆధారంగా రూపొందించబడింది. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు పాత్రదారులుగా నటించడం విశేషం. ప్రదర్శనకు ముఖ్య వాయిద్య సహకారం అందించిన ప్రముఖ కీబోర్డ్ ప్లేయర్ శంకర్ ,తబలా వాయిద్యకారులు బతుకమ్మ రాజశేఖర్ మరియు సంగీత సారథి శ్రీ లాల్రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక సంగీతం అందించారు. ప్రధానాపాధ్యాయురాలు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జీవన జ్యోతి మాట్లాడుతూ, ఇంత చారిత్రాత్మక, విద్యా సమృద్ధి గల పద్యనాటికను కొండకల్ పాఠశాల వేదికగా ప్రదర్శించడం మా పాఠశాలకి గర్వకారణం అన్నారు. ఈ ప్రదర్శనలో భాగంగా ఉపాధ్యాయులు కమలేశ్, హనుమంతు, రవూపొద్దిన్,ఆశీర్వాదం, శ్రీనయ్య , సురేశ్, మజిరుల్లా అన్సారీ, శ్రీనివాస్ జైదుపల్లి, రెడ్యారాదోడ్, సుధాకర్ గౌడ్, నవీన్ గోరెంక , శ్రీనివాస్ ఎన్నారం, శివరామ్, చిరంజీవులు, హరి చరణ్, హాశికేశ్వరులు తదితరులు వివిధ పాత్రలను ధరించి ప్రేక్షకులను అలరించారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో చారిత్రాత్మక అవగాహన పెంచడంలో సహాయపడింది.

# తరతరాల చీకటిని తరిమి వెలుతురై ఉదయించిన అఖండ అక్షర జ్యోతి-సావిత్రి బాయి పూలే



**బిఆర్ఎస్ జిల్లా నాయకులు సామాజికవేత్త డా, ర్యాకల శ్రీనివాస్**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : భువనగిరి మండలం, తాజ్ పూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194 వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు సామాజికవేత్త , డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ తరతరాల చీకటిని తరిమి వెలుతురై ఉదయించిన అఖండ అక్షర జ్యోతి తల్లి సావిత్రి భాయి పూలే అని అన్నారు, మహిళా హక్కులే మానవ హక్కులని నినదించి సనాతన, చాందస, మత, సాంఘిక మూడ దురాచారాల నిర్మూలనకై ఉద్యమించిన సామాజిక వైతాళికురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు, భారతదేశపు తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా రచయితగా, సంఘసంస్కర్తగా సమాజ అభివృద్ధి కోసం, సమ సమాజ స్థాపన కోసం చేసిన పోరాటం చరిత్రాత్మకం అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# విద్యా ప్రదాత మహాత్మా సావిత్రి బాయి పూలే జీవిత చరిత్ర పాఠ్యాంశాల్లో చేర్పించాలి

**కాయితి శంకర్**

**ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు**



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 03 : సావిత్రి భాయి పూలే జీవిత చరిత్ర ను పాఠ్యాంశాల్లో చేర్పించాలని ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కాయితి శంకర్ అన్నారు. రాయికల్ పట్టణంలోని అంబెద్కర్ చౌరస్తాలో శుక్రవారం దళిత సంఘాల ఆధ్వర్యంలో సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎస్సి వెల్ఫేర్ అసోసియోషన్ జిల్లా అధ్యక్షులు కాయితి శంకర్ ముఖ్య అతిథిగా హాజరైనారు. సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం కాయితి శంకర్ మాట్లాడుతు మహాత్మా సావిత్రి బాయి పూలే బుడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహిళలకు చదువు చెప్పిన భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు అని ఆమె జీవితాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని అయన పిలుపునిచ్చారు. భర్త మహాత్మా జ్యోతి రావు పూలే సహకారంతో విద్య నేర్చుకుని అనేక మంది నిరుపేద మహిళలకు మహిళా పాఠశాలలు పెట్టి చదువు నేర్పించిన చదువుల తల్లి ఆమె అని, అగ్రవర్ణాలు ఆమెను నిత్యం దుర్భాషలాడుతూ బురద నీళ్లు కొట్టినా అవమానించిన మొక్కవోని దీక్షతో అనేక పాఠశాలలు స్థాపించి చదువు నేర్పించారు. ఆమె మహిళా సంస్కరణలకు మొట్టమొదటిగా నాంది పలికిన సావిత్రి బాయి జయంతిని కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాద్యాయ దినోత్సవంగా ప్రటించడం హర్షణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో...బాపురపు నర్సయ్య, మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి వేల్పుల ప్రవీణ్, మాల మాల మహానాడు రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జానాగోపి, మాల మహానాడు జిల్లా కార్యదర్శి చెలిమెల మల్లేశం, మాజీ సర్పంచ్ రెబ్బాష్ మల్లయ్య, మహమ్మద్ ఇంతియాజ్, అంబెద్కర్ ఆశయ సాధన సమితి వ్యవస్థకులు చింతకుంట సాయికుమార్ అంబెద్కర్ రిస్ట్ ఉపాధ్యాయులు వేల్పుల గంగరాజం, తాజా మాజీ సర్పంచ్ బెక్కం తిరుపతి, కొత్తపల్లి గోపాల్, లింగపల్లి రాజేష్, బిజెపి నాయకులు బన్న సంజీవ్, ఆత్రం రవిందర్ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి విద్యాసాగర్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : నాంపల్లిలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి విద్యాసాగర్ గారి తల్లి కీ,శే పార్వతమ్మ గారు ఇటీవల మరణించగా నేడు వారి నివాసానికి చేరుకుని విద్యాసాగర్ ని పరామర్శించి, కీ,శేపార్వతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన, మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ ఈ కార్యక్రమంలో బాలల హక్కుల కమిషన్ సభ్యులు పానుగోతు అంజన్ రావు, బిఆర్ఎస్ నాయకులు రాచకొండ రవీంద్ర చారి, కొండ గిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు



## జాతీయ రహదారి భద్రతా ఉత్సవాల పోస్టర్లు, బ్రోచర్స్ ఆవిష్కరించిన సబ్ కలెక్టర్ అమిత్

మిర్యాలగూడ జనవరి 3:-( వార్తమిర్రర్) : జాతీయ రహదారి భద్రత మాసం అవగాహన కార్యక్రమం పోస్టర్లు, బ్రోచర్లను సబ్-కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ శుక్రవారం ఆయన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలను చైతన్యవంతులు చేయాలని కోరారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మిర్యాలగూడ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎల్. వీరస్వామి, తహసీల్దార్ ఎన్.హరిబాబు, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనరసింహారెడ్డి



హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి : మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనరసింహారెడ్డి. అనంతరం ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి, రచ్చ ఖేమ్ టెక్నాలజీస్ క్యాలెండర్ ను అందచేశారు.

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ వి విద్యార్థి ఉద్యమ నాయకుడు మధు



ఎల్బీనగర్ 1, జనవరి : తెలంగాణ రాష్ట్ర బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. రామారావు ని బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో బి ఆర్ ఎస్ విద్యార్థి విభాగం మలిదశ తెలంగాణ ఉద్యమ కారుడు, ఎల్బీనగర్ యూత్ సీనియర్ నాయకుడు మధు కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా కేటీఆర్ కు శుభాకాంక్షలు తెలుపుతూ ఉద్యమ నాయకుడు మధు పూల బోకెను అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ ఉద్యమ నాయకుడు మధును శాలువాతో ఘనంగా సత్కరించి పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పని చేసి కెసిఆర్ ను ముఖ్యమంత్రి చేసే వరకు పోరాటం చేయాలని సూచించారు.



## ఇజ్తిమా గాహ్ కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించిన చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య

శంకర్పల్లి , జనవరి: 03:(వార్త మిర్రర్) : శంకర్పల్లి పట్టణ పరిధి అతిథి గ్రౌండ్ లో (నేడు, రేపు) శని, ఆది రోజులలో జరిగే ఇజ్తిమా గాహ్ కార్యక్రమ ఏర్పాట్లను శుక్రవారం చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలకు ఇబ్బందులు కలగకుండా అధికారులంతా సమన్వయంతో పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఉపసర్పంచ్ ప్రవీణ్ కుమార్, కో ఆప్షన్ సభ్యుడు మహమూద్ ఉన్నారు.



## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఎంపీ ధర్మపురి అరవింద్ లకు పాలాభిషేకం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 3 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ చిత్ర పటాలకు భారతీయ జనతా పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు బాలే చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జగిత్యాల జిల్లాకు నవోదయ స్కూల్ మంజూరు మరియు 2025 నూతన సంవత్సరం లో రైతులకు పీఎం, కిసాన్ సన్మాను యోజన నిధి కింద సంవత్సరానికి ?10,000 కు పెంచుతూ జీవో మంజూరు చేసిందని, అలాగే నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో ప్రధాని నరేంద్ర మోడీ మరియు ఎంపీ ధర్మపురి అరవింద్ ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గొడ్డండ్ల రాజగోపాల్, గొడ్డండ్ల రాజశేఖర్, మిట్టపల్లి రాజేందర్, అంగడి పరమేశ్వర్, రచన్, ప్రవీణ్, హరీష్, బాపు, శశిధర్, నందు, వెంకటి, పురుషోత్తం, రైతులు గంగారం, దోమకొండ బక్కన్న, కొల్లూరు భూమన్న, రాజు, లక్ష్మణ్ పాల్గొని పాలాభిషేకం చేశారు.



## జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థి, ఉపాధ్యాయుడు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 3 : జగిత్యాల జిల్లా రాయికల్ మండల పరిధిలో నిర్వహించిన ఇంగ్లీష్ ఓలంపియాడ్ మరియు ఎలాక్యూషన్ పోటీలో మండల స్థాయిలో రెండింటిలోనూ రెండవ స్థానం పొంది, జిల్లా స్థాయికి ఎంపికైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపతిపూర్లో చదువుతున్న విద్యార్థి వేగంటి సిధార్థ ను మరియు ఇంగ్లీష్ ఉపాధ్యాయులు తాటిపెల్లి వేణుగోపాల్ లను ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు యూ.వి .రమణి, ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య, సిరిపురం మహేష్, సహాభాజ్ హుస్సేన్, పులిశెట్టి సంజయకుమార్, ఖమారుద్దీన్, తాటిపెల్లి వేణుగోపాల్, కూరగాయల సురేష్, భైర్నేని వంశీదర్ రావు, పోచంపెల్లి సరోజన, పల్లెం భవాని, గాలి పుష్పలత, చింత శైలజ, ఓఎస్. అలపట్ల సాయాబు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





# ప్రతి ఒక్కరికి అక్షర జ్ఞానం అందించిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే

### ::: ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ జనవరి 3:-(వార్తమిర్రర్) : భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయులు సావిత్రి బాయ్ పూలే జయంతి సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మా రెడ్డి బిఎల్ఆర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే అణగారిన వర్గాల హక్కుల కోసం జ్యోతి రావు పూలేతో కలిసి ఎంతోమందికి విద్యను అందించిన మహనీయులు. దేశంలో మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా పనిచేసి నేటికీ ఎంతో మంది మహిళలకు ఆదర్శనీయమన్నారు. పూలే దంపతులు సమాజంలో విద్య ప్రాధాన్యతను తెలిపి ఎన్నో పాఠశాలను ప్రారంభించి ప్రతిఒక్కరికీ అక్షర జ్ఞానం చేశారన్నారు. మహనీయురాలిని జయంతి సందర్భంగా స్మరించుకోవడం చాలా గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

# విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

మిర్యాలగూడ జనవరి 3:-( వార్తా మిర్రర్) మిర్యాలగూడ విద్యుత్తు డివిజన్ ఆఫీసు ఆవరణలో విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా అన్ని యూనియన్లు సంఘాల ఇంజనీర్స్ ఉద్యోగులు మహిళా ఉద్యోగులు కార్మికులు కాంట్రాక్టర్స్ సావిత్రిబాయి చిత్రపటానికి బీసీ నాయకులు మారం శ్రీనివాస్ ఇంజనీర్స్ నాయకులు రవీందర్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మారం మాట్లాడుతూ దేశంలో ప్రథమ ఉపాధ్యాయులు కవయిత్రి సావిత్రిబాయి పూలే జనవరి 3న జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రతి సంవత్సరం జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం సంతోషకరమని ప్రభుత్వానికి విద్యుత్ ఉద్యోగులన్నారు. సావిత్రిబాయి పూలే చదువు చెప్పిన భూమిగా వర్ణిస్తూ స్త్రీ విద్య విప్లవకర్త సావిత్రిబాయి పూలే ఆదర్శమని వారి ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో 327 యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆంజనేయులు రాజేశ్వరరావు, 1104 యూనియన్ అధ్యక్షులు, కార్యదర్శి షఫీ, నరేందర్రెడ్డి, టిఆర్వికెవిఎస్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు తోట వెంకటేశ్వర్లు, సైదులు మైనార్టీ సంఘం రిజ్వాన్, సత్తార్ ఎస్సీ ఎస్టీ సంఘం నాయకులు ఏఈలు బాలు, అమర్ సింగ్,



అకౌంట్ ఆఫీసర్ శ్రీనివాస్, హరికిషన్, ఏఈ ప్రభాకర్, శివ, రవీందర్, నవీన్ రెడ్డి, నాగమణి, పద్మ, సీతారాములు, కృష్ణ, ఉదయ చారి, ఎల్లయ్య చారి, ప్రసాద్, విజయ శేఖర్, నరసింహ, అధికారులు సబ్ ఇంజనీర్లు కాంట్రాక్టర్లు ఉద్యోగులు సావిత్రిబాయి పూలే ఫోటోకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# మహిళా హక్కులే మానవ హక్కులు : సావిత్రిబాయి పూలే జయంతి





మిర్యాలగూడ, జనవరి 3:-( వార్త మిర్రర్) : మిర్యాలగూడ మండలం జప్తి వీరప్ప గూడెం జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల లో సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవాన్ని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి శిరీష మాట్లాడుతూ అగ్రవర్ణ ఆదిపత్య బ్రాహ్మణ భావజాలానికి వ్యతిరేకంగా వెనకబడిన, శుద్ర, నిరాశ్రయ, నిరుద్ధ జాతుల చైతన్యం కోసం మొట్టమొదటి బాలిక పాఠశాలలను ఏర్పాటు చేసి సమాజాన్ని సంస్కరించడం కోసం వితంతు పునర్వివాహాలను జరిపించి, వితంతు మహిళలు స్వశక్తి మీద బ్రతికేలాగా వారికి శిక్షణ ఇచ్చారని, బాలిక హత్య ప్రతిబంధక గృహాలను ఏర్పాటు చేసి ఆనాటి సమాజంలో వెళ్ళూనుకొని ఉన్న మూఢనమ్మకాలను, దురాచారాలను రూపుమాపడానికి కృషిచేసి మహిళలు విద్యావంతులై వారి హక్కులు వారు వినియోగించుకున్నప్పుడే నిజమైనటువంటి హక్కులు వస్తాయని తెలిపి తన భర్త జ్యోతిబాపూలే తో కలిసి సత్యశోధక సమాజాన్ని ఏర్పాటు చేసి ఎంతోమందిని చైతన్యవంతం చేసిన సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకుని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా మహిళ ఉపాధ్యాయులు శిరీష, మాధవి, చంద్రకళ లకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్య, వై దామోదర్ రెడ్డి, పి.జగదీశ్వర్ రెడ్డి, వి.మాధవి, టి.శ్రీనివాసరెడ్డి, జల్ రాం, చంద్రకళ, సీతారాములు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలి

### ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



మిర్యాలగూడ, జనవరి 3:- (వార్తమిర్రర్) : తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి కోరారు. ఐద్వా, డివైఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డ్ లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేకంగా పండగలు ఉన్నాయని వాటిని కాపాడాలని కోరారు ముఖ్యంగా మహిళలు సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా ముగ్గులు వేశారని చెప్పారు. మహిళలు ఇంటికే పరిమితం కాకుండా అన్ని రంగాలలో రాణించాలని సూచించారు. మహిళా సమస్యల పరిష్కారం కోసం ఐద్వా పోరాటాలు చేస్తుందని దీనికి మహిళలందరూ మద్దతు తెలిపాలని కోరారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. మహిళలు అక్యంగా ఉండి హక్కుల సాధన కోసం పోరాడాలని కోరారు. అనంతరం ఉత్తమ ముగ్గులకు బహుమతులు అందజేశారు పోటీలో పాల్గొన్న వారందరికీ కాన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలోఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి, సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి డా.మల్లు గౌతమ్ రెడ్డి, సిపిఎం జిల్లా నాయకులు రవి నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, పరుశురాములు,యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి ఐద్వా నాయకురాలు గాదె పద్మ, అరుణ, కౌసల్య, పాదురీ గోవర్ధనా, ఊర్మిల,ఎస్ కె మున్నిసాబేగం, మణెమ్మ, నిర్మల, కోడి రెక్క మల్లయ్య, వాడపల్లి రమేష్, రమణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాలువ నీటి ద్వారా నష్టంపోయిన రైతులను ఆదుకోవాలి: భూపతిపూర్ గ్రామ రైతుల విజ్ఞప్తి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 3 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామ శ్రీరామ్ సాగర్ కాలువ తూముల గుండా నీరు వెళ్లకుండా చెత్తా-చెదారం ఉండటంతో కాలువ గట్టు పై నుండి పెద్ద ఎత్తున నీరు రైతుల పంట పొలాల్లోకి ప్రవహించడం ద్వారా నాట్లు వేసినటువంటి తీపిరెడ్డి శేఖర్ పొలం, తీగల రాజేందర్, తీగల తిరుపతి, తీగల నారాయణ తో పాటు వీరి చుట్టూ ఉన్న రైతులు దాదాపుగా ఒక 20 నుండి 50 ఎకరాల పైగా పంట నష్టం జరిగింది. వరి నాట్లకు ముందు చదును చేసినటువంటి బురద మన్ను మొత్తం కొట్టుకుపోవడం వల్ల భూమి సారవంతం, ఉన్న పోషకాలు అన్ని కొట్టుకుపోయాయని, మళ్లీ తిరిగి నాట్లు వేసే సమయం, పరిస్థితి రెండు లేదని రైతులు ఆవేదన వ్యక్త పరిచారు. రైతుల న ష్టాన్ని అర్థం చేసుకుని ఎన్ని ఎకరాల పంట నష్టపోయారో అధికారులు గుర్తించి పంట నష్టపరిహారం ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. అప్పట్లో కాలువ నీరు అందరికి చేరే విధంగా లస్కర్లు నీటి విడుదల ముందే కాలువల పరిస్థితి పరిశీలించి తూముల గుండా ఏలాంటి ఆటంకం లేకుండా నీరు ప్రవహించేలా చర్యలు తీసుకునే వారనీ... ఇప్పుడు కాలువల పరిశీలన చేసే నాథుడే లేదని అందువల్లనే ఇప్పుడీ పరిస్థితి నెలకొన్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నష్టపోయిన ప్రతి రైతుకు త్వరితగతిన పరిహారం అందిచాలని మండల అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## బైక్ ఢీ వృద్ధుడి మృతి



మిర్యాలగూడ , జనవరి 3:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన కూలీ పనులు చేసే బిల్లా కృష్ణమూర్తి(70) గురువారం సాయంత్రం తన ఇంటి నుండి కిష్టాపురం గ్రామంలోని పాలకేంద్రం వద్దకు వెళ్లి పాలు పోసి తిరిగి నడుచుకుంటూ అద్దంకి - నార్కెట్పల్లి రహదారిపై అద్దంకి వైపు నుండి వచ్చే రోడ్డు ఎడమవైపుకు నడుచుకుంటూ వస్తుండగా కిష్టాపురంలో గొల్లగూరి రామ్మోహన్ రెడ్డి ఇంటి ముందుకు వచ్చేసరికి సుమారు రాత్రి 7 గంటల సమయంలో దామరచర్ల వైపు నుండి మిర్యాలగూడ వైపు వస్తున్న బుల్లెట్ మోటార్ సైకిల్ ను నడుపుతున్న నోసుము నాగేష్ అను వ్యక్తి తన మోటార్ సైకిల్ ని అతివేగంగా జాగ్రత్తగా నడిపి కృష్ణమూర్తిని వెనుక వైపు నుండి ఢీకొనగా తలకు ఎడమ మోకాలి కింది భాగంలో ఎడమ తొడ వద్ద, ఎడమ చేతికి గాయాలు కాగా 10 అంబులెన్స్ లో మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తీసుకుని వచ్చి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స జరుగుతూండగా అదే రోజు రాత్రి 10.30 గంటలకు చనిపోయాడని మృతుని భార్య బిళ్ళ మహాలక్ష్మి అమ్మ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చల్లా వెంకటేశ్వర్లు శుక్రవారం తెలిపారు. మృతునికి ఇద్దరు కూతుర్లున్నారు.



## ఆడపిల్లలకు ఆధునిక విద్య అందించాలి

### ::: మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 3 : పురుషులతో సమానంగా ఆడపిల్లలకు ఆధునిక విద్య అందించాలనే లక్ష్యంతో సావిత్రిబాయి తన జీవితాన్ని అర్పించారని మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు అన్నారు. శుక్రవారం జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని బాలికల పాఠశాలలో మహిళ ఉపాధ్యాయులు పద్మజ, పాతిమబేగం, వనిత, తిరుమల, పద్మ, తరంగిణి, రజిత, హైమవతి, హర్షియ, స్వరూప లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల విద్యకు ప్రాధాన్యం కల్పించి, అణచివేత కు గురైన వర్గాలకు న్యాయం దక్కేందుకు సావిత్రిబాయి తన జీవితాన్ని త్యాగం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మ్యాకల అనురాధ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్, మాజీ జడ్ సి లు మ్యాకల రమేష్, కార్యదర్శి కడకుంట్ల నరేష్, క్లబ్ సభ్యులు వాసం ప్రసాద్, బొమ్మకంటి నవీన్, ఎర్ర సుమన్, జిల్లాల సూర్యం రెడ్డి, ప్రధానోపాధ్యాయులు పొన్నం రమేష్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పారిపెల్లి గంగాధర్, సత్యం, విద్యార్థులు పాల్గొన్నారు.



## సామాజిక సేవ చేయడం అందరి బాధ్యత

### ::: రాయికల్ ప్రెస్ క్లబ్(జేఏసీ) అధ్యకులు, కోశాధికారి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 3 : సమాజంలో సామాజిక సేవ చేయడం ప్రతి ఒక్కరి లక్ష్యంగా ఎంచుకోవాలని జగిత్యాల జిల్లా రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ అధ్యక్షులు వాసరి రవి, కోశాధికారి మచ్చ శేఖర్ అన్నారు. రాయికల్ ప్రెస్ క్లబ్(జేఏసీ) ఆధ్వర్యంలో అర్చన ఐ కేర్ రాయికల్ వారి సౌజన్యంతో రాయికల్ పట్టణంలోని ప్రగతి విద్యాలయం లో విద్యార్థులకు ఉచిత నేత్ర వైద్య పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా అందిస్తున్న పాత్రికేయులు సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టడం శుభపరిణామం అని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్క పౌరుడు సామాజిక సేవే ధ్యేయంగా పనిచేస్తే, సమాజంలోని అసమానత రుగ్మతలు తొలగిపోతాయని వారు అన్నారు. సర్వేంద్రియానం నయనం ప్రధానం అన్న విధంగా ప్రతి ఒక్కరు కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని వారు సూచించారు. ప్రతి విద్యార్థి తమ అనుకున్న లక్ష్యాలను సాధించాలంటే శరీరంలో ముఖ్య భాగమైన నేత్రాలను తరచు పరీక్షించుకోవాలని వైద్యులు సూచించారు. విద్యార్థులకు ఉచితంగా నేత్ర పరీక్షలు నిర్వహించిన వైద్యులను, శిబిరాన్ని ఏర్పాటు చేసిన పాత్రికేయులను పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నేత్ర వైద్యులు సుమన్, పర్వేజ్, పాఠశాల ప్రిన్సిపాల్ బాలే శేఖర్, డైరెక్టర్ బాలే నిఖిల్ కుమార్, ప్రెస్ క్లబ్ జేఏసీ ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్, ఉపాధ్యక్షులు చింతకుంట సాయికుమార్, సీనియర్ పాత్రికేయులు సింగిడి శంకరయ్య, నాగమల్ల శ్రీకర్, ఎండీ.ముజఫర్, సయ్యద్ రసూల్, సింగాని శ్యామ్ సుందర్, వాసం లింబాద్రి, తిరుమల శంకర్, కార్య వర్గ సభ్యులు కల్లెం శ్రీనివాస్, ఇమ్మ డి విజయ్, ప్రవీణ్, అనుపురం లింబాద్రీ గౌడ్, జితేందర్, గోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## సావిత్రిబాయి పూలే 194 వ జయంతి వేడుకలు

### మహిళా అభ్యున్నతికి మార్గదర్శి సావిత్రిబాయి పూలే.. ఊర్కోడ మాజీ సర్పంచ్ మ్యాకల శ్రీనివాసులు

కల్వకుర్తి జనవరి 3 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలం ఎమ్మార్వో ఆఫీస్ ముందు సావిత్రిబాయి పూలే 194వ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. మహిళా అభ్యున్నతికి దారి చూపిన మార్గదర్శి కుల వివక్షత పిత్రు స్వామిగా పీడల పై పోరాడిన వీరనారి, సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే అని అన్నారు. శుక్రవారం సా విత్రి బాయి పూలే జయంతి సందర్భంగా ఊర్కొండ మాజీ సర్పంచ్ మ్యాకల శ్రీనివాసులు కల్వకుర్తి మండలం ఎమ్మార్వో ఆఫీస్ ముందు ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మహిళల విద్యకు ఆధ్యురాలిగా నిలిచి, సమానత్వం కోసం పోరాడిన సావిత్రి బాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం హర్షించదగిన విషయమని, సమాజంలో చారిత్రాత్మకమైన మార్పుకు సావిత్రిబాయి పూలే పునాది వేశారని అన్నారు. అదేవిధంగా మహిళా ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

### ::: బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి

కల్వకుర్తి ఊర్కొండ జనవరి 3 వార్త మిర్రర్ ప్రతినిధి:-ఊర్కొండ మండలం నర్సంపల్లి గ్రామానికి చెందిన కదిరే లక్ష్మణ్ యాదవ్ నిన్న అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. ఈ విషయాన్ని బిజెపి నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు, నాగర్ కర్నూల్ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ముచర్ల జనార్దన్ రెడ్డి తక్షణమే స్పందించి ఆర్థిక సహాయం కింద రూ”5000 రూపాయలు అందజేయడం జరిగింది. మృతుడి కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటానని అధైర్య పడవద్దునని అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. వి.ప్రవీణ్ రెడ్డి,కే.బాలస్వామిగౌడ్,వి.అఖిల్ గౌడ్, వి.శివ గౌడ్,పి రాఘవేందర్,వి.కిరణ్ గౌడ్,కే. తిరుమలేష్,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# గుట్టుగా గుడుంబా దందా

**తండాలు గ్రామీణ ప్రాంతాలలో గుట్టుగా గుడుంబా తయారీ**

**గుట్టు చప్పుడు కాకుండా అమ్మకాలు**

**పల్లెల నుంచి పట్టణాల దాకా జోరుగా విక్రయాలు**

**పత్తాలేని ఎక్సైజ్ శాఖ అధికారులు**





కల్వకుర్తి జనవరి 3 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలం లో నాటుసార తయారీ జోరందుకుంది. మద్యం ధరలు ఎక్కువగా ఉండడంతో పేద,మధ్య తరగతి వర్గాల కి చెందిన వారు తక్కువ ధరల్లో లభించే గుడుంబా వైపు మరలుతున్నారు. మద్యం తాగాలంటే వంద రూపాయలు వెచ్చించవలసి వస్తుంది. క్వాటర్ మందు తాగాలంటే 200 లకు పైగా ఖర్చవుతుంది. దీని ఆసరాగా చేసుకున్నా దళారుల దందా చాప కింద నీరుల పారుతుంది.దీంతో పల్లెలతో పాటు పట్టణాలలోను సారా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. కల్వకుర్తి మండలంలోని వివిధ ప్రాంతాలలో సారా విచ్చలవిడిగా తయారవుతుంది. గుట్టు చప్పుడు కాకుండా ప్లాస్టిక్ కవర్లలో నింపి రవాణా చేస్తున్నారు. తండాలు, మారుమూల గ్రామాల్లో గుడుంబా తయారవుతున్నట్లు తెలుస్తుంది.ద్విచక్ర వాహనాల పై ఇతర గ్రామాలు, పట్టణాలకు,సరఫరా చేస్తున్నారు.కొందరు సారా తయారీని వృత్తిగా మలుచుకొని పెద్ద ఎత్తున తయారు చేసి అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గతంలో గుడుంబా తయారీ పెద్ద ఎత్తున సాగేది. అప్పట్లో గత ప్రభుత్వం గుడుంబా తయారీకి అడ్డుకట్ట వెయ్యడానికి బెల్లం నిషేధించింది.దీంతో పాటు సారా తయారీకి అలవాటు పడిన కుటుంబాలకు వివిధ ఉపాధి అవకాశాలను కల్పించారు.అనంతరం వారు సారా తయారీ మానుకునేలా చర్యలు తీసుకున్నారు. అయితే ఇటీవలే కాలంలో సారా తిరిగి గుప్పుమంటోంది. గుడుంబాను నిరోధించాల్సిన సంబంధిత ఎక్సైజ్ అధికారులు మూలాలపై దృష్టి పెట్టకుండా అడపాదడపా దాడులు చేస్తూ అమ్మకం దారులకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారనే విమర్శలు వస్తున్నాయి.

## గుడుంబా పై ఎక్సైజ్ శాఖ నిఘా కరువు

మండలంలోని నిషేధిత గుడుంబా పై ఎక్సైజ్ శాఖ ప్రత్యేక నిఘా పెట్టలేకపోతుందననే విమర్శలు వస్తున్నాయి. ప్రధానంగా నాటుసారా తయారు చేసే మూలాలపై సంబంధిత శాఖ అధికారుల దృష్టి సాధించకపోవడంతో విచ్చలవిడిగా నాటుసారా తయారవుతుందనే వాదన వినిపిస్తుంది..సారా అమ్మకాలు ఆగాలంటే తయారీ మూలాలపై దృష్టి సాధించాల్సిన అవసరం ఉంది. కట్టడి చేయాల్సిన అధికారులు అలసత్వం సామాన్యులకు ప్రాణసంకటంగా మారింది. ఇకనైనా ఎక్సైజ్ శాఖ అధికారులు దృష్టి సారించి గుడుంబా తయారీని అడ్డుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# బ్రహ్మణీయ భావజాలాన్ని ధిక్కరించిన క్రాంతికారి సావిత్రిభాయి పూలే

**కెవిపిఎస్ ఆధ్వర్యంలో**

**ఘనంగా సావిత్రి భాయి పూలే 194వ జయంతి**



మిర్యాలగూడ జనవరి 3:-(వార్తమిర్రర్) : బ్రహ్మణీయ భావజాలాన్ని ధిక్కరించిన క్రాంతికారి సావిత్రిభాయి పూలే అని, మహిళల చదువు,అభ్యున్నతి కోసం కృషి చేసిన సావిత్రిభాయి పూలే ఆశయ సాధనకు కృషి చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరుశురాములు అన్నారు. సావిత్రిభాయి పూలే 194వ జయంతిని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ ఆధ్వర్యంలో స్థానిక జడ్పి బాలికల హైస్కూల్లో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పరశురాములు మాట్లాడుతూ సావిత్రిబాయి జయంతిని జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మహిళోద్ధరణకు సావిత్రిబాయి చేసిన సేవలు అనన్యం అసామాన్యం. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా, సతీసహగమనానికి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు చేశారన్నారు. సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కెవిపిఎస్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు కోడిరెక్క మల్లయ్య , జిల్లా కమిటీ సభ్యులు దైద దేవయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. సావిత్రి భాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నమన్నారు. మహిళా సాధికారతకు అవిరాళంగా కృషి చేసిన ధీరవనితకు దక్కిన గౌరవ గుర్తింపన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 03 : చౌటుప్పల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షులు బొడ్డు శ్రవణ్ కుమార్ అధ్యక్షతన ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ పాల్గొని నివాళులు అర్పించి, అనంతరం మాట్లాడుతూ ఈ దేశంలోనే మొట్టమొదటిసారిగా మహిళలకు చదువు నేర్పినటువంటి చదువుల తల్లి గొప్ప సంఘసంస్కర్త, రచయిత్రి సావిత్రిబాయి పూలే అని ఆయన అన్నారు. భర్త మహాత్మా జ్యోతిరావు పూలే ప్రోత్సాహం తో చదువు నేర్చుకొని, అగ్రవర్ణ బ్రాహ్మణులు అవమానించి, దాడి చేసినా కూడా ధైర్యంగా వాటిని ఎదుర్కొని, భారతదేశంలో మొట్టమొదటి సారిగా బాలికల కోసం పాఠశాలను నెలకొల్పి, వారికి చదువు నేర్పిన మొట్టమొదటి ఉపాధ్యాయురాలు అని ఆయన అన్నారు. అలాంటి మహనీయుల ఆశయాలు ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉన్నదని ఆయన అన్నారు. వారిని సమాజం ఎప్పటికీ మరువదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమకారుడు కట్టెల లింగస్వామి ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు చీమకండ్ల శ్రీనివాస్, మాదిగ జర్నలిస్టు పోరం మండల అధ్యక్షులు ఆరుట్ల లింగస్వామి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బోయ (ఉల్వకాయ) మల్లేష్, దళిత కళా మండలి నాయకులు బర్రె



సుధాకర్,ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కాకి జ్యోతి బస్, రాజ్ పెరియర్, బోయ సృజన్, బోదుల స్వామి, బొమ్మ నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# మెట్రో ఉదయం దినపత్రిక క్యాలెండర్‌ను

## ఆవిష్కరించిన సిఐ మన్మధకుమార్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 03 : చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మెట్రో ఉదయం దినపత్రిక 2025వ సంవత్సరం నూతన క్యాలెండర్ ను శుక్రవారం సీఐ మన్మధ కుమార్, ఎస్ ఐ లక్ష్మణ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నిత్యం సమాజంలో జరుగుతున్న నిజాలను వెలికితీస్తూ ప్రజలకు చేరవేస్తున్న మెట్రో ఉదయం దినపత్రిక అంచలంచలుగా ఎదుగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెట్రో ఉదయం పాత్రికేయులు కత్తుల రవి, ప్రకాష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



## ఓయూలో సావిత్రిబాయి పూలే జయంతి

## నిర్వహించిన టిడిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు విజయ్ నాయక్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 3 ...ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ వేదికగా చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను తెలంగాణ డెమోక్రటిక్ స్టూడెంట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు విజయ్ నాయక్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు విజయ్ నాయక్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటి ఉపాధ్యాయులుగా పేరుగాంచినరని తెలిపారు, ఆమె తొమ్మిదవ సంవత్సరంలో 12 సంవత్సరాల జ్యోతిరావు పూలేతో వివాహం చేసుకున్నారని, జ్యోతిరావు పూలే తన భార్య అయిన సావిత్రిబాయి పూలే కు విద్యాభ్యాసం నేర్పి తీర్చిదిద్దారని, బాల్యవివాహాలకు వ్యతిరేకంగా, అంటరానితనానికి వ్యతిరేకంగా శ్రీ విముక్తి ఉద్యమాలు చేశారని తెలిపారు, దేశంలో సగభాగం ఉన్న స్త్రీలలో చైతన్యం రావడం కోసం మహిళలకు చదువు అవసరమని గ్రహించి మహిళల చదువు కోసం అనేక పాఠశాలలు నెలకొల్పారని, ప్లేగు వ్యాధిగ్రస్తులకు వైద్య సహాయం అందించటం కూడా జరిగిందని అన్నారు, నేడు మహిళలు సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకొని దేశంలో మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టుటలో మహిళలు చైతన్యవంతం కావాలని కోరారు. రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క విప్లవాత్మకగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించుకోవడం దేశానికి మొట్టమొదటగా మన తెలంగాణ రాష్ట్రం ఆదర్శమని అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీఎస్ఎఫ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు విజయ్ నాయక్, హంస ఓయూ అధ్యక్షులు నామ సైదులు, ఓయూ తెలుగు పరిశోధక విద్యార్థి నాయకుడు కాంపాటి వెంకన్న, టీడీఎస్ఎఫ్ ఆల్ యూనివర్సిటీ కన్వీనర్ మాలోతు సురేష్ బాబు, నవీన్, అనంతయ్య, సురేందర్ నాయక్, బాబి వివిధ ఓయూ విద్యార్థి సంఘాలు పాల్గొన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని కలెక్టర్ కు వినతి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 3 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ధావన్ పల్లి గ్రామంలో గత 30 సంవత్సరాల నుండి గ్రామ పంచాయతీ ఏర్పాటు అయినప్పటి నుండి ఇప్పటివరకు గ్రామ పంచాయతీ సర్పంచ్ రిజర్వేషన్లలో ఒక్కసారి కూడ ఎస్సీ రిజర్వేషన్ రానందున వచ్చే సర్పంచ్ ఎన్నికల్లో ధావన్ పల్లి గ్రామానికి ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని ఆల్ ఇండియా అంబెడ్కర్ యువజన సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు చెలిమెల మల్లేశం గారు ఈ రోజు జగిత్యాల జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.



## మండలపరిషత్‌లో సావిత్రిబాయిపూలేకు ఘన నివాళులు

మిర్యాలగూడ జనవరి 3:-( వార్తా మిర్రర్) : సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మ చిత్రపటానికి పూలమాలతో ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీఓ ఎం రమేష్, పర్య వేక్షకులు పి.కరుణాకర్ రావు, జాతీయ ఉపాధి హామీ పథకం ఎపిఓ కళావతి, ఎస్ఎ పాషా, కార్యాలయ, ఈజీఎస్ సిబ్బంది, ఈ పంచాయతీ ఆపరేటర్లు ఘన నివాళులర్పించారు.



## ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారినికలిసిన

## నారాయణపూర్ విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంగం నాయకులు

సంస్థాన్ నారాయణపూర్ జనవరి 3:( వార్త మిర్రర్) : 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలంగాణ తొలి శాసనసభాపతి శాసన మండలి ప్రధాన ప్రతిపక్ష నేత గౌరవనీయులు సిరికొండ మధుసూదనాచారీ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన సంస్థాన్ నారాయణపురం విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం నాయకులు పెద్దలు మధుసూదనాచారి విశ్వ బ్రాహ్మణుల అభివృద్ధి కోసం సహకారం అందిస్తానని చెప్పారు విశ్వబ్రాహ్మణులు రాజకీయంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు ఈ సందర్భంగా కలిసిన వారిలో సంఘం రాష్ట్ర నాయకులు శ్రీ కొండపర్తి బాల బ్రహ్మాచారి సంఘం మండల శాఖ అధ్యక్షులు దాసోజు వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు చల్లేటి యాదగిరి చారి మండల ప్రధాన కార్యదర్శి కొండోజు వెంకటేశ్వర్లు మండల ఉపాధ్యక్షులు వజ్రాల వెంకటాచారి కొండోజు విజయ్ కుమార్ చారి మహేశ్వరం నాగభూషణ చారి సంబోజు సురేష్ చార కూరెళ్ల జలంధరాచారి గుంటూజు కుమారస్వామిచారి తదితరులు పాల్గొన్నారు



## శంషాబాద్ మండల

## బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా మంచర్ల మోహన్ రావు

వార్త మిర్రర్ శంషాబాద్ : శంషాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా మంచర్ల మోహన్ రావు ను ఎన్నుకున్నారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్ర నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి, నివాసంలో శుక్రవారం ఎన్నికైనట్లు పత్రాన్ని అందజేశారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి, మాజీ ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్ , మల్కారం పిఎసిఎస్ చైర్మన్ బుర్కుంట సతీష్ , మరియు బిఆర్ఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ సర్పంచ్ డి. సత్యనారాయణ గౌడ్, అశోక్, చిన్న గంట రాజేందర్ రమేష్, రాజు నాయక్,ఆఫ్షన్ నెంబర్ గౌస్, బిఖ్య నాయక్,గుంటి చరణ్, శ్రీశైలం, గోపాల్, వెంకట్ రెడ్డి,హనుమంతు, రాజు,జంగయ్య, మురళి గౌడ్,నవీన్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన కారు నడిపి

## మనో ధైర్యం నింపిన ఎమ్మెల్యే టీ.ప్రకాష్ గౌడ్



వార్త మిర్రర్ శంషాబాద్ : శంషాబాద్ మండల్ పెద్ద గోల్కొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనెగౌని శ్రీకాంత్ గౌడ్ ముఖ్య అనుచరుడు కామోనిభాయ్ దేవేందర్ శుక్రవారం నూతన మారుతి డిజైర్ వాహనాన్ని కొనుగోలు చేశాడు.కామోని భాయి దేవేందర్ రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు టీ.ప్రకాష్ గౌడ్ వీరాభిమాని.ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్ కు ఫోన్ చేసి దేవేందర్ ను వెంట తీసుకుని తన వాహనం తో రావాల్సిందిగా ఫోన్ చేసి చెప్పడంతో వెంటనే దేవేందర్ తన నూతన వాహంతొ ఎమ్మెల్యే ఇంటికి వెళ్లడం జరిగింది ఎమ్మెల్యే నూతన వాహనాన్ని తన చేతుల మీదుగా నడిపించి దేవేందర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. అందుకు దేవేందర్ సంతోషంతో ఎమ్మెల్యే కి శాలువాతో పూల బొకే తో సన్మానించి మిఠాయి తినిపించి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... నియోజకవర్గంలోని ప్రజలకు తన యొక్క అభిమానులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తనపై అభిమానాన్ని చూపుతున్న వాళ్లకి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానాని తెలియజేశారు

# హమాలీల సమ్మెపై అధికారులు స్పందించాలి

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ 3వ రోజు మోకాళ్లపై నిలబడి వినూత్న నిరసన తెలిపిన హమాలీ కార్మికులు



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 03 : సివిల్ సప్లయి హమాలీ కార్మికులకు పెంచిన కూలీ రెట్ల జి. ఓ ను విడుదల చేయాలని గత 3 రోజులుగా హమాలీ కార్మికులు నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న నేటికీ అధికారులు స్పందించకపోవడం విచారకరమని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ అన్నారు. శుక్రవారం రోజున సివిల్ సప్లయి హమాలీస్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో పెంచిన కూలి రేట్ల జి.ఓ ను విడుదల చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న నిరవధిక సమ్మె 3వ రోజు యధావిధిగా కొనసాగింది. ఈ సందర్భంగా 3వ రోజు చౌటుప్పల్ గోడౌన్ వద్ద హమాలీల సమ్మెకు ఇమ్రాన్ మద్దత్తు తెలిపి మాట్లాడుతూ పెంచిన కూలి రెట్ల జీవో విడుదల చేయాలని కార్పొరేషన్ రాష్ట్ర కమిషనర్ గారికి మరియు సంబంధిత అధికారులకు 18.12.2024 నాడు సమ్మె నోటీస్ ఇచ్చిన నేటికీ స్పందించలేదని, హాస్టళ్లకు మరియు స్కూళ్లకు బియ్యం వేయాలని సాకుతో అధికారులు హమాలీ కార్మికులపై ఒత్తిడి చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని అయన అన్నారు. గత 3 నెలల క్రితం తేదీ 4 10 2024 నాడు సివిల్ సప్లయి కమిషనర్ గారి సమీక్షంలో జరిగిన చర్చలకు సంబంధించిన జీవో కాపీ విడుదల చేసే వరకు సమ్మె ఎదవిదిగా కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శంకర్,ఏఐటీయూసీ మండల అధ్యక్షులు టంగుటూరి రాములు, ఏఐటీయూసీ నాయకులు ఎండీ రెహ్మాన్, హమాలీ యూనియన్ నాయకులు బోదుల యాదయ్య, కొక్కు సైదులు, కె. శంకరయ్య, ఈశ్వర్, వెంకటయ్య, లింగస్వామి, శ్రీకాంత్, సంజీవ, స్వామి, మహేష్, స్వీపర్ ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఓయూలో జైపాల్ సింగ్ ముండా 122వ జయంతి వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 3...ఆదివాసి ప్రజల హక్కుల ప్రదాత భారతత రాజ్యాంగంలోని 5వ,6వ షెడ్యూల్డ్ ప్రాంతాల రూపకర్త జైపాల్ సింగ్ ముండా 122వ జయంతి వేడుకలు ఉస్మానియా ఆర్ట్స్ కాలేజ్ ఆవరణంలో ఓయూ ఆదివాసీ విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు సాగబోయిన పాపారావు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ... భారత రాజ్యాంగ కమిటీ సభ్యుని గా 1938 లో ఆదివాసీ మహాసభ ఏర్పాటు చేసి ఆదివాసి హక్కుల కోసం నిరంతరం పోరాడి మహనీయుడు జార?ండ్ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన ఆదివాసి మేధావి, మొట్టమొదటి హాకీ కెప్టెన్, నేటి ఆదివాసీ ప్రజలు అనుభవిస్తున్న హక్కుల (చట్టాలు, జీఓ)కోసం రాజ్యాంగ సభలో పోరాటం చేసిన జైపాల్ సింగ్ ముండా అని కొనియాడారు. భవిష్యత్తులో జరిగే ఆదివాసీ ఉద్యమాలకు విద్యార్థులు కీలక భూమిక పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి పరిశోధక విద్యార్థులు అరేం అరుణ్ కుమార్, గౌరీ వేణి ప్రవీణ్ కుమార్, ఐపతి రావు, కుంజ కోటి, డాక్టర్ మట్ట రంగరాజు , ఆన్సర్, మడవి అజయ్, పాపారావు, సున్నం గోవింద్, ఆత్రం భగవత్ రావు, సుమంత్, ఉదయ్, క్రాంతి, కుంజా దుర్గా, కొంద్రు భవాని తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి

### బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్

దేవరకొండ జనవరి 03 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులతో కలసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి అక్కడ నుంచి ఆర్డిఓ ఆఫీస్ వరకు భారీ ర్యాలీ ఏర్పాటు చేసి ఆర్డిఓ కార్యాలయం ముందు మహా ధర్నా చేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నటువంటి బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ విద్యార్థుల 4 వేల 500 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ , స్కాలర్షిప్ లను తక్షణమే విడుదల చేయాలని లేనిపక్షంలో ఆర్డిఓ ఆఫీసును దిగ్బంధం చేస్తామని విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వాలు ఆటలు ఆడుకుంటున్నాయని ప్రభుత్వాలకు విద్యార్థుల సంక్షేమం అవసరం లేదా అని లేనియెడల నియోజకవర్గంలో ఉన్నటువంటి అన్ని విద్యాసంస్థలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చోల్లేటి భాస్కరాచారి, బహుజన మేధావి డాక్టర్ ఏకుల రాజారావు,లావుడి భాష నాయక్, మేడమౌని సంతోష్ యాదవ్,మాకం చంద్రమౌళి,



తూటపల్లి శ్రీను, పున్న వెంకటేష్, కానుగుల మధు, మేదర సంఘం వెంకటయ్య, లింగంపల్లి గోవిందు, కానుగుల యాదయ్య, రాచాల బద్రి, కొణిదల కృష్ణయ్య, లింగంపల్లి యాదయ్య, లింగంపల్లి రమేషు, నేలపట్ల సైదులు,శేఖర్, ప్రైవేట్ కాలేజీ యజమాన్యంలు, విద్యార్థులు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 03 : చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేట్ గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ స్కూల్ లో సావిత్రి బాయ్ పూలే జయంతి ఘన ంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు చెంచల శ్రీనివాస్, పాల్గొని మాట్లాడుతూ భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయు రాలిగా, రచయితగా, సంఘసంస్కర్తగా సమాజ అభ్యున్నతి కోసం - సమసమాజ స్థాపన కోసం ఆమె చేసిన పోరాటం చారిత్రాత్మకం. సావిత్రిభాయి పూలే గారి ఆశయ స్వప్నాల్ని నెరవేరుస్తాం. భారత రాజ్యాంగంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ప్రాథమిక హక్కుగా పొందుపరిచిన విద్యను అందరికి అందేలా కృషి చేయడం జరిగింది. హెడ్ మాస్టర్ నర్సింగ్ రావు,ఉపాధ్యాయులు ఉపాధ్యరాయలు,బూత్ కన్వీనర్ గంధం ఆంజనేయులు, వర్కురి యాదయ్య, విద్యాధ్రులు తదితరులు పాల్గొన్నారు..

# మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా సావిత్రిబాయి పూలే జయంతి

### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం

### రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జరుపుల లక్ష్మి-తిరుపతి



దేవరకొండ జనవరి 03 వార్త మిర్రర్ : సావిత్రిభాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జరుపుల లక్ష్మి-తిరుపతి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా అణగారిన మహిళలకు అక్షర జ్ఞానం అందించిన మహనీయులు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. సావిత్రిబాయి పూలే గొప్ప ఉద్యమకారిణి, రచయిత్రి, మంచివక్త, కులంపై కలంతో యుద్ధం నడిపిన కవయిత్రి. స్త్రీ, పురుష సమానత్వం కోసం సాగిన ఉద్యమాల్లో ఆమె ప్రత్యక్షంగా పాల్గొన్నారు అని ఆమె తెలిపారు. కులం, పురుషాధిక్య, సామాజిక ఉద్యమాల్లో పాల్గొన్న ఏకైక మహిళ ఉద్యమకారిణి అని ఆమె తెలిపారు. బ్రాహ్మణీయ ఆధిపత్య వర్గాల చేతుల్లోనే ఉన్న ఉద్యమాలకు ప్రత్యామ్నాయంగా సాగిన పోరాటాల్లో ఆమె పీడితుల పక్షాల అగ్రగామిగా నిలిచారు. 1852లో మహిళా సేవ మండలి పేరిట మహిళా సంఘాన్ని స్థాపించారు. వితంతువుల పట్ల వివక్ష, అక్రమ సంతానం పేరిట శిశువుల హత్యలకు వ్యతిరేకంగా పోరాటాలు నడిపారు. అనాధ బాలలు, శూద్ర బాలికలందరూ తన బిడ్డలని అక్కున చేర్చుకున్నారు. 1873లో సత్యశోధక్ సమాజ్ మహిళా విభాగం పేరిట కులాంతర వివాహాలు చేపట్టారు. భారతీయు లందరికీ సమాన ఉన్నత విద్య అందుబాటులో ఉండాలని ఆమె పేర్కొన్నారు. ఆ మహనీయురాలి జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకోవడం మహిళలందరికీ గర్వకారణమని,దీనికి సహకరించిన రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కి దేవరకొండ శాసన సభ్యులు బాలు నాయక్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలిజేయడం జరిగింది.



## మన్నె సుబ్రహ్మణ్యంకు ఘన నివాళులు

కాప్రా,వార్త మిర్రర్,జనవరి 3:ప్రముఖ పారిశ్రామిక వేత్త, ప్రగతి ఇండస్ట్రీస్ అధినేత,సమాజ సేవకులు మన్నె సుబ్రహ్మణ్యం మృతి తనను ఎంతగానో కలచివేసిందని మాజీ మంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం కీసర మండ లం,నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీల తెదేపా ఆధ్వర్యంలో నాగారం మున్సిపాలిటీ లోని ఎంవైఆర్ గార్డెన్లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,పారిశ్రామికవేత్త మన్నె సుబ్రహ్మణ్యం సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి హాజరై సుబ్రహ్మణ్యం చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ సుబ్రహ్మణ్యం దమ్మాయిగూడ, నాగారం,కాప్రా కమ్మ సంఘానికి పెద్దగా వ్యవహరించారు. గతంలో తెదేపా పార్టీలో క్రియా శీలక పాత్ర పోషించారని,ఆయన అకాల మరణం తనను ఎంతగానో కలచి వేసిందని, ఆయన ఆశయాలు కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కందికంటి అశోక్ కుమార్ గౌడ్,నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి,వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, టీజీకే మూర్తి,కొత్త రామారావు,సుంకర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే జయంతిని రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించడం హర్షనీయం: బోరెల్లి సురేష్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 3... చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194వ జయంతి ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణంలో బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ ఓయూ ఇన్చార్జ్ కల్వకుర్తి శ్రీశైలం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా అధికారికంగా ప్రకటించడం రాష్ట్ర సభండ వర్గాలు హర్షించదగ్గ విషయమని, ప్రజా ప్రభుత్వంలో బీసీలకు సముచిత గౌరవం కల్పించడం మంచి పరిణామం అన్నారు. ఈ నిర్ణయం తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డి కి మరియు రాష్ట్ర మంత్రి మండలి ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజల చిరకాల స్వప్నం అయినా సావిత్రిబాయి పూలే జయంతిని ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించాలని ఏళ్ల తరబడి డిమాండ్ ఉన్నా ,ఏ ప్రభుత్వం పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ స్వాగతిస్తుందని అన్నారు. సావిత్రిబాయి పూలే బడుగు బలహీన వర్గాలకు విద్యను అందించి వారి జీవితాల్లో వెలుగు నింపిన మహాయోధురాలని, మనువాదుల ఆటంకాలను లెక్కచేయకుండా ప్రతి దళిత బహుజన బిడ్డలకు చదువు నేర్పిన నిజమైన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని అన్నారు. దేశంలోనే తొలిసారిగా శూద్రులకు పాఠశాల నిర్మించి విద్యను అందించిన సావిత్రిబాయి పూలే గారికి దేశంలోనే తొలిసారిగా మన రాష్ట్రం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గాలి




అధికారికంగా ప్రకటించి జరుపుకోవడం సావిత్రిబాయి పూలే గారికి ఇచ్చే సముచిత గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు ఆరెకంటి శ్రీకాంత్, మంద మల్లేష్, కరుణాకర్,మహేష్, మోహన్, రాజు, మధు తదితరులు పాల్గొన్నారు.



## పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా, విక్రయం చేస్తు అక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తిపై పిడి యాక్ట్

మిర్యాలగూడ జనవరి 3:-(వార్తమిర్రర్) : మిర్యాలగూడ పోలీసు సబ్ డివిజన్ పరిధిలో ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) బియ్యం అక్రమ కొనుగోలు, రవాణా, విక్రయాలు జోరుగా చేస్తూ ప్రభుత్వ ఖజానాను, ప్రతిష్టను దెబ్బ తీస్తున్న మందపాటి నరసింహరాను ప్రివెంటివ్ డిటెన్షన్ (పిడి) యాక్టు కింద శుక్రవారం అరెస్టు చేసి చంచల్ గూడ జైలుకు పంపామని మిర్యాలగూడ డిఎస్పి కె. రాజశేఖర్ రాజు శుక్రవారం రాత్రి జారీ చేసిన ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా దాచేపల్లి గ్రామానికి చెందిన నరసింహరావు గత 2015 నుండి పిడిఎస్ అక్రమ రవాణా కేసుల్లో అనేక సార్లు మిర్యాలగూడ టూ టౌన్, వాడపల్లి పోలీస్ స్టేషన్ లలో అరెస్టు అయ్యాడన్నారు. తన అనుచర బృందం అక్రమ రవాణా చేసేవాడన్నారు. గత నవంబర్ 17న అరెస్టు అయి 19 రోజుల పాటు జైల్లో ఉండి ఇటీవలే బెయిల్ పై బయటకు వచ్చి యధావిధిగా అక్రమ రవాణా చేస్తున్నందున, రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు నరసింహారావును అరెస్టు చేసినట్టు డిఎస్పి తెలిపారు. అరెస్టు పత్రాన్ని రూరల్ సీఐ కె. వీరబాబు, ఎస్ఐలు చల్లా వెంకటేశ్వర్లు అందజేసి చంచల్ గూడ జైలుకు తరలించారు.

# దేవరకొండలో అంగన్వాడీల పదవి విరమణ మహోత్సవం

### పదవి విరమణ పొందిన వారికి శాలువాలతో సత్కారం

దేవరకొండ జనవరి 03 వార్త మిర్రర్ : ఉద్యోగికి పదవి విరమణ సర్వసాధారణమని దేవరకొండ సిడిపిఓ చంద్రకళ అన్నారు. దేవరకొండ పట్టణంలో దేవరకొండ సెక్టార్ లోని శాఖవెల్లి, దేవరకొండ చెరువు కొమ్ము తండా లలో విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీ టీచర్లు ఆయాలకు పదవి విరమణ కార్యక్రమాన్ని దేవరకొండ పట్టణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన సిడిపిఓ చంద్రకళ 65 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేవరకొండ సెక్టర్ వారి ఆధ్వర్యంలో పదవీ విరమణ పొందినవారికి శాలువాతో సత్కరించి వారికి ఫోటో ప్రేమలను జ్ఞాపకాలుగా అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిడిపిఓ చంద్రకళ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు ఆయాల సేవలు అంగన్వాడీ కేంద్రాలలో వారు అందించిన సేవలు మరువలేనివని ఆమె అన్నారు. ఉద్యోగం చేసే వారికి పదవీరమణ సర్వసాధారణం అని ఎన్నో ఎదుర్కొంటూ వారు సేవలందించారని ఆమె తెలిపారు. పదవి విరమణ అనంతరం వారి శేష జీవితాన్ని వారి కుటుంబ సభ్యులతో గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఏసీ డిపిఓ జే.అనురాధ ఖాతీజ సూపర్వైజర్ విజయలక్ష్మి అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు.

